ప్రజాశక్తి

మంగళవారం 9 సెప్టెంబర్ 2025   8 పేజీలు





గుంటూరు   పల్నాడు

మరొకరికి మెలియోడోసిస్

- తురకపాలెంలో కొనసాగిన ఆరోగ్య, సహాయ కార్యక్రమాలు
- సరఫరా చేస్తున్న నీరు చాలడం లేదని స్థానికుల ఆవేదన
- ఐసిఎఆర్ బృందం మట్టి, నీటి నమూనాలు సేకరణ
- నేడు గ్రామానికి ఐసిఎంఆర్ బృందం



నీటి నమూనాలను సేకరిస్తున్న ఐసిఎఆర్ బృందం

ప్రజాశక్తి-గుంటూరు

తురకపాలెంలో మరొకరికి మెలియోడోసిస్ నిర్ధారణైంది. ఇప్పటికే ఈ వ్యాధితో ఒకరు చికిత్స పొందుతుండగా, తాగా ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న వ్యక్తికి మెలియోడోసిస్ నిర్ధారణైనట్లు అధికారులు తెలిపారు. ఇద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. సంక్రమణ వ్యాధుల నియంత్రణ చర్యలను మరింతగా బలోపేతం చేసేలా రాష్ట్ర, జిల్లా స్థాయి వైద్యారోగ్య శాఖాధికారులు, ఎయిమ్స్, ప్రైవేట్ వైద్య నిపుణులతో విస్తృత స్థాయిలో కృషి చేస్తున్నామని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి చెప్పారు. గ్రామంలో 10 బృందాల ఆధ్వర్యంలో 41 రకాల పరీక్షల కోసం ఇంటింటికి సర్వే కొనసాగుతోంది. మూడ్రోజులుగా వైద్య బృందాలు చేపట్టిన వైద్య పరీక్షలు దాదాపుగా కొలిక్కొచ్చాయి. 18 ఏళ్లు నిండిన వారు గ్రామంలో 2058 మంది ఉండగా దాదాపు 300 మంది వలస వెళ్లారు. మిగిలిన 1770 మందికిగాను 1501 మందికి పరీక్షలు పూర్తి చేసి, నమూనాలను ఎప్పటికప్పుడు గుంటూరు, తెనాలి, విజయవాడలోని ల్యాబ్‌లకు పంపిస్తున్నారు. ఎయిమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం వైద్యులు సంక్రమణ నియంత్రణ చర్యలను పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. ఆస్టర్ రమేష్ ఆసుపత్రి నుండి వచ్చిన ఇన్ఫెక్షన్ స్పెషలిస్టులు, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టులు గ్రామంలో ఓపి కేసులను పరీక్షించి చికిత్స అందించారు. రక్త నమూనాల పరీక్షలలో అసాధారణ ఫలితాలున్న వారికి సంబంధిత విభాగం వైద్య నిపుణుల ఆధ్వర్యంలో చికిత్స అందించడంతో పాటు తదుపరి చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)కు పంపుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. సోమవారం ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చర్ రీసెర్చ్ బృందాలు గ్రామంలో 6 చోట్ల మట్టి నమూనాలు, రెండు చోట్ల నీటి నమూనాలు సేకరించారు. మట్టి, నీరులో ఏ విధమైన బ్యాక్టీరియా ఉందో ఈ పరీక్షల ద్వారా నిర్ధారణవుతుంది.

నీరు అందట్లేదు..

గ్రామంలో ట్యాప్‌ల ద్వారా ఇస్తున్న నీటి సరఫరాను ప్రభుత్వ ఆదేశాలతో నిలిపివేసిన నేపథ్యంలో ట్యాంకర్ల ద్వారా వేరే ప్రాంతాల నుండి సరఫరా చేస్తున్నారు. అయితే ఈ నీరు సరిపోవట్లేదని గ్రామస్తులు చెబుతున్నారు. అన్ని లైన్లకూ నీరు అందట్లేదు. ప్రతి ఇంటికీ 20 లీటర్ల నీటిని సరఫారా చేస్తున్నా, ఇతర అవసరాలకు వాడుకోవటానికి ఇస్తున్న నీరు మాత్రం సరిపోవట్లేదు. కొన్ని ఇళ్లకు నీరే అందట్లేదు. అధికారులు నీటి ట్యాంకర్లను రోడ్డు చివరన ఉంచుతున్నారు. ప్రజలు నీటిని పట్టుకొని సొంత డ్రమ్ముల్లో నింపుకుంటున్నారు. ఈ క్రమంలో ట్యాంకర్లు వెళ్లలేని అనేక వీధుల్లోని ప్రజలకు నీరు అందట్లేదు. కొందరికి గేదెలు కూడా ఉండటంతో ఇస్తున్న నీరు సరిపోవట్లేదని చెబుతున్నారు. ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల ద్వారా సరఫరా చేస్తేనే నీరందుతుంది. అయితే నీటి నమూనాలకు సంబంధించి పరీక్షా ఫలితాలు రాకపోవటం, రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో నీటి సరఫరాపై నిర్ణయం తీసుకోవటంతో ఆ విధంగా చర్యలు తీసుకోలేకపోతున్నారు.

రక్త పరీక్షలు ఈ విధంగా ఉన్నాయి...

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఇప్పటి వరకూ

▶ 2లో

తురకపాలెం మరణాలపై న్యాయ విచారణ

- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం
- ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు డిమాండ్

మెయిన్‌లో


పూర్తి వైకల్యం.. పింఛను దూరం..

పుట్టుకతోనే వదిలేసిన తల్లిదండ్రులు - స్వచ్ఛంద సంస్థ ఆదరణలో బాలుడు

ప్రజాశక్తి - పెదకాకాని



మండల పరిధిలోని తక్కెళ్లపాడులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న విద్యార్థి పుట్టుకతోనే రెండు చేతులూ, కాళ్లు పూర్తి వైకల్యంతో జన్మించడంతో తల్లిదండ్రులు బాపట్ల ప్రభుత్వాసపత్రిలో వదిలేసి వెళ్లారు. దీంతో ఆ బాలుణ్ణి గోరంట్లకు చెందిన కార్మెల్ సేవా సదన్ స్వచ్ఛంద సేవా సంస్థ దత్తత తీసుకొని బాగోగులు చూస్తూ చదివిస్తోంది. అయితే బాలునికి మాత్రం ప్రభుత్వం అందించే సామాజిక పింఛను రావడం లేదు. బాబుకు ఏడు రోజులు వయసు నుండి అన్నీ తామూ చూసుకుంటున్నామని, ప్రభుత్వ పథకాలు ఏమైనా వర్తిస్తే అతని ఉన్నత చదువులకు ఉపయోగపడతాయని సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. బాలుని ఉన్నత భవిష్యత్‌కు అధికారులు సహకరించాలని, పథకాలను వర్తింపజేయాలని కోరుతున్నారు.



ఫెన్సింగ్ తొలగింపును అడ్డుకుంటున్న రైతులు

రైతుల్ని పొక్లెయిన్లతో తోసేసి.. పొలం నుండి గెంటేసి..

- పూలింగ్‌కు ఇవ్వని భూముల్లోనూ సిఆర్‌డిఎ అధికారుల దౌర్జన్యం
- ఎంత చెప్పినా అధికారులు వినలేదని బాధిత రైతుల ఆవేదన

ప్రజాశక్తి - తుళ్లూరు

తమ భూములను రాజధాని నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్‌లో ఇవ్వలేదని మొత్తుకుంటున్నా వినిపించుకోకుండా తమపై అధికారులు దౌర్జన్యం చేశారని రైతులు వాపోయారు. రాజధాని అమరావతి పరిధిలోని మందడం గ్రామానికి చెందిన పసుపులేటి జమలయ్యకు సర్వే నంబర్ 225/1లో 0.40 సెంట్లు వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిని జమలయ్య ల్యాండ్ పూలింగ్‌లో ఇచ్చేందుకు అంగీకరించలేదు. మరోరైతు కలపాల శరత్ కుమార్‌కు 0.30 సెంట్లు ఉండగా ఆయన కూడా భూమి ఇవ్వలేదు. అయితే వీరిద్దరి భూమికి ఆనుకొని ఉన్న పొలాన్ని హోటల్ నిర్మాణం కోసం జివి ఎస్టేట్స్ అండ్ హోటల్స్ కోసం కొంతమంది వ్యక్తులకు సిఆర్‌డిఎ అధికారులు కేటాయించారు. మూడ్రోజుల క్రితం తమ భూముల్లోని ఫెన్సింగ్‌ను జివి ఎస్టేట్స్ అండ్ హోటల్స్ నిర్వాహకులు దౌర్జన్యంగా తొలగించారని

▶ 2లో



సాగర్‌కు వరద - 14 గేట్ల ద్వారా నీరు విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

శ్రీశైలం జలాశయం నుండి నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో సోమవారం సాగర్ 14 క్రస్ట్ గేట్లను 5 అడుగుల వరకు ఎత్తి 112224 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కుడి కాల్వకు 9700 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 9167, ప్రధాన విద్యుత్ కేంద్రం నుండి 34510 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి ద్వారా 2400 క్యూసెక్కులు, వరద కాల్వ నుండి 300 క్యూసెక్కుల నీటిని , మొత్తం 146734 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590.00 అడుగులు, నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 589.20 అడుగుల వద్ద ఉంది. ఇది 309.6546 టీఎంసీలకు సమానం.

కొరత లేకుంటే రైతులకెందుకివ్వరు

ఎరువుల అంశంపై రైతుసంఘం - బ్లాక్ మార్కెట్‌ను కట్టడి చేయాలని డిమాండ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎరువుల కొరత లేదని అధికారులు ప్రకటిస్తూనే రైతులను మాత్రం ఉట్టిచేతుల్తో ఎందుకు పంపిస్తున్నారని రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు ప్రశ్నించారు. నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. యూరియాను బ్లాక్ మార్కెట్‌లో బస్తా ధర రూ.400కు అమ్ముతుండడం ప్రజాప్రతినిధులకు, వ్యవసాయాధికార్లకు తెలియకుండానే జరుగుతోందా? అనే అనుమానం వస్తోందన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని, కేసులు నమోదు చేస్తామని చెబుతున్న అధికారులు ఎన్ని దుకాణాల లైసెన్సులు రద్దు చేశారో. ఎన్ని దుకాణాలపై కేసులు నమోదు చేశారో వివరాలు వెల్లడించాలన్నారు. యూరియాతో పాటు రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులపై నియంత్రణ ఎత్తివేసి సకాలంలో పంపిణీ చేయాలన్నారు. బ్లాక్

▶ 2లో



వార్త మెయిన్‌లో

యూరియా సరఫరాలో జాప్యం, సిబ్బంది అనుచిత ప్రవర్తనతో ఆగ్రహానికి గురైన రైతులు పల్నాడు జిల్లా ఈపూరులో సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం యూరియాను అధికారుల పర్యవేక్షణలో ఒక్కోరైతుకు రెండు కట్టల చొప్పున అందించారు.

ఉత్తమ అధ్యాపకులకు సన్మానం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఉత్తమ అధ్యాపకులుగా అవార్డులు అందుకున్న పలువురు బీసీ అధ్యాపకులకు వర్సిటీ బిసి ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. ఉత్తమ అధ్యాపకుల అవార్డు అందుకున్న ఆచార్య జి చెన్నారెడ్డి, నూట కార్యదర్శిగా ఎన్నికైన ఆచార్య ఎం త్రిమూర్తి రావు, ఆర్ట్స్ ప్రతినిధిగా ఎంపికైన ఆచార్య వి తులసీదాస్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న యు సూర్యకామేశ్వరిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు సి హెచ్ సాంబశివరావు, కార్యదర్శి ఐ సాయిరాం, సాగర్, ఎన్ శ్రీనివాస్, డి ఈ ఈ వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

కరాటేలో మోడరన్ స్టెల్లార్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పల్నాడు జిల్లా దాచేపల్లిలో ఆదివారం జరిగిన జాతీయ స్థాయి ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి డి.జస్వంత్ కటా, టీం కటా, వెపన్ విభాగాలలో మూడు బంగారు పతకాలు, కమిటీ విభాగంలో వెండిపతకం సాధించాడని ఆ సంస్థల చైర్మన్ చేబ్రో మహేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీ విభాగంలో 6వతరగతికి చెందిన విద్యార్థి బి.మణి కంఠకాంస్య పతకం గెలుపొందారన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థు లు చదువుతో పాటు క్రీడల పట్ల విద్యార్థుల ఆసక్తిని గుర్తించి వారిని అన్ని రకాలుగా ప్రోత్సహించటం తల్లిదండ్రుల ఉపా ధ్యాయుల కర్తవ్యమని ఉద్ఘాటించారు. పతకాలు సాధించిన విద్యార్థులను ప్రత్యూష, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ప్రసూన, కరా టే మాస్టర్స్ బి.రాజా, బి.బాలు, ప్రత్యేకంగా అభినందించారు.

బొడ్డు రామారావుకు ఘన నివాళులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పెన్షనర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, బొడ్డు రామారావు మృతి విచారకరమనీ, ఆయన లేని లోటు పుడ్చ లేనిదని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం ఆయన స్థానిక పెన్షన్ అసోసియేషన్ కార్యాలయంలో బొడ్డు రామారావు చిత్ర పటం ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిం చారు. ఆయన మాట్లాడుతూ బొడ్డు రామారావు పెన్షన్ అసో సియేషన్ అధ్యక్షులుగాను, కార్యదర్శిగాను పెన్షనర్లకు విశేష సేవలు అందించారన్నారు. అనంతరం సంఘ ప్రధాని కార్య దర్శి కెబిఅర్జి ప్రసాద్ మాట్లాడుతూ సమయపాలన పాటిం చటంలో అయనకు ఆయనేసాటి అని కొనియాడారు. అనం తరం ఆయన చిత్రపటానికి నాయకులు కుటుంబసభ్యులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - మాచర్ల

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఐసిడియస్ ప్రాజెక్ట్ మాచర్ల కార్యాలయ పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాలు పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థినులు దర ఖాస్తులు చేసుకోవాలని సిడిపిఓ తోటకృష్ణవేణి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఐసిడియస్ ప్రాజెక్ట్ మా చర్ల కార్యాలయ పరిధిలోని మాచర్ల, రెంటచింతల, వెల్దుర్తి, దుర్గి, కారెంపూడి మండలాలు, మాచర్ల మున్సి పాలిటిలో ఖాళీ ఏర్పడిన అంగన్‌వాడీ కార్యకర్త, సహాయ కురాలు పోస్టులు భర్తీ చేయుటకై మహిళా అభ్యర్థినులు నుండి దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. స్థానికులైన వివాహిత మహిళలు, వయస్సు 2025, జులై ఒకటో తేదీ నాటికి 21 ఏళ్లు నిండి 35ఏళ్ల లోపువారై ఉండాలి, కనీస విద్యార్హత 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అదనపు విద్యా ర్హతలకు ప్రాముఖ్యత ఇవ్వబడుతుందని చెప్పారు. పాసు పోర్ట్ ఫోటో, 10వ తరగతి ఉత్తీర్ణత ధృవీకరణ పత్రము (మార్కుల జాబితా), ఆధార కార్డు, కుల ధృవీకరణపత్రము, నివాస ధృవీకరణ పత్రములు దరఖా స్తునకు జతపరచి ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఐసిడియస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అందివ్వాలని కోరారు.

పెండింగ్ డిఏలు విడుదల చేయాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం చిలకలూరిపేట మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలలు సంద ర్శించి సంఘం సభ్యత్వ నమోదు సోమవారం సేకరించా రని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరరావు రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని పాఠ శాలల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య లను తమ దృష్టికి తెచ్చారన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలు విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలలో తక్షణ రెండు డీఏ ప్రకటించాలని కోరారు.

సూపర్ సిక్స్ హామీలకు ప్రాధాన్యం : ఎమ్మెల్యే మాధవి



ప్రజాశక్తి గుంటూరు

ప్రజలకి ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎం. ఎల్.ఏ గళ్ళ మాధవి తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళ మాధవి ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్, స్త్రీ శక్తి కార్యక్రమం విజయోత్సవ సభ సోమవారం సాయంత్రం ఏటుకూరు రోడ్డులో జరిగింది. తొలుత ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి నల్లచెరువుకు చేరుకున్నారు. గుంటూరు నల్లచెరువు 3 బొమ్మల సెంటర్ నుండి ఏటుకూరు బైపాస్ వరకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి వేలాది మంది మహిళలతో కలసి భారీ ర్యాలీగా ముందుకు కదిలారు. ఈ ర్యాలీకి ట్రాన్స్ జెండర్స్ కూడా భాగ మవ్వటం ఆకట్టుకుంది. సభా వేదిక పై సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గళ్ళా మాధవి మాట్లాడుతూ మహిళలు సాధికారత సాధిస్తేనే, దేశం అభివృద్ధి చెందుతుంది. ఏపీలో సూపర్ సిక్స్‌లో 4 పథకాలు మహిళల కోసమే పెట్టారు. అది ఈ ఎన్డీయే కూటమి ప్రభుత్వంకు మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. మహిళా సాధికారత కోసం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మోడీ కృషి చేస్తున్నారని అని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఎం ఎల్ ఎ మహమ్మద్ నసీర్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజలకి అండగా నిలిచిందని, గళ్ళా మాధవి ఎమ్మెల్యే గా గెలిచిన నాటి నుండి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజా సమస్యలు తీరుస్తున్నారన్నారు. ఎం.ఎల్.ఏ బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ మొదటి నుంచి చంద్రబాబు నాయుడు మహిళలకు అండగా నిలిచారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత చంద్రబాబు దే అని ఎమ్మెల్యే కొనియాడారు. టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పొడపాటి తేజస్వి మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఏం జరుగుతుందో, స్త్రీ శక్తి అంటే ఏమిటో ఈరోజు చూపించారు. జగన్ రెడ్డి పాలనలో మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు తిరుపతిరావు, జనసేన జిల్లా అధ్యక్షుడు గాది వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనయిన శ్రీనివాస్ యాదవ్, టిడిపి నాయకులు షేక్ సజ్జిల, నన్నపనేని రాజకుమారి, శనకాయల అరుణ,మాకినేని పెద్ద రత్తయ్య, శిల్పారామం కార్పోరేషన్ చైర్మన్ మంజుల రెడ్డి, డి.సి. ఎం.ఎస్.ఛైర్మెన్ వడ్రాణం హరిబాబు, సింహాద్రి కనకాచారి పాల్గొన్నారు.

మరొకరికి మెలియోడోసిస్

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన రక్త పరీక్షలలో అసాధారణ ఫలితాలు వచ్చిన వ్యక్తుల ఆరోగ్య పరిరక్షణ కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి మొత్తం పరీక్షల్లో మధుమేహం 6.59 శాతంగా ఉండగా ఇందులో పురుషుల్లో 10 శాతం, 50 ఏళ్లు పైబడిన పురుషుల్లో 37 శాతంగా ఉంది. మధుమేహం నిర్ధారణైన 74 మందికి హెచ్‌బిఎ1సి పరీక్షలు నిర్వహిస్తున్నారు. లివర్ ఫంక్షన్ టెస్టుల్లో (ఎల్‌ఎఫ్‌టి) 26.69 శాతం అసాధారణతలు కనిపించాయి. వీరిలో ఎక్కువ శాతం 20 నుండి 50 ఏళ్ల మధ్య వయసున్న పురుషులున్నారు. ఈ మార్పులు ఆల్కహాలిక్ హెపటైటిస్‌కు సూచనగా ఉన్నాయని, దీర్ఘకాలం మద్యపానం కారణంగా ఎల్‌ఎఫ్‌టి విలువలు అసాధారణంగా ఉన్నవారిని గ్యాస్ట్రో ఎంటరాలజిస్టులకు రిఫర్ చేసి, జిజిహెచ్ డీ-అడిక్షన్ టీమ్ ద్వారా కౌన్సెలింగ్ అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. మూత్రపిండాల పరీక్షల్లో 6.41శాతం అసాధారణతలు కనిపించాయి. వీటిలో ఎక్కువగా 60 ఏళ్లు పైబడిన వయస్సులో ఉన్నవారిని జిజిహెచ్‌లో నెఫ్రాలజిస్టులకు రిఫర్‌చేసి, మరింత విపులమైన పరీక్షలు చేయిస్తున్నారు.

వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించే కార్యక్రమాలపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ నోడల్ అధికారి డాక్టర్ ఎ.సిరి ఆధ్వర్యంలో నిపుణుల కమిటీ సమీక్ష నిర్వహించి తదుపరి కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. మంగళవారం ఢిల్లీ నుండి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ నిపుణుల బృందం గ్రామాన్ని సందర్శించనున్నది. ప్రస్తుతం గ్రామానికి చెందిన ఏడుగురు వ్యక్తులు అనారోగ్య కారణాలు, ఇన్ఫెక్షన్ డీసీజ్‌తో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఆగస్టు 21న చేరిన పి.ఎలీషా, 31న చేరిన పి.నరసింహారావుకు మెలియోయిడోసిస్ వ్యాధి నిర్ధారణైంది. అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది. మైన్స్ అండ్ జియాలజీ శాఖ, ఏపీపీసీవీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన గాలి నాణ్యత పరీక్షల్లో కణాల స్థాయిలు ఆమోదనీయ పరిమితులలోనే ఉన్నాయని ఫలితాలు వచ్చాయి. పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పారిశుధ్య పనులు కొనసాగుతున్నాయి. సోమవారం కూడా గ్రామంలోని 3,829 మందికి అల్పాహారం, మధ్యాహ్నా, రాత్రి భోజనాలు అందించినట్లు అధికారులు తెలిపారు.

కొరత లేకుంటే రైతుకెందుకివ్వరు

(మొదటి పేజీ తరువాయి)

మార్కెట్‌ను నియంత్రించి ఎరువులను పక్కదారి పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పంటల బీమాను పునరుద్ధరించి అన్ని పంటలకూ వర్తింపజేయాలని కోరారు. రైతుసేవా కేంద్రాలకు, పిఎసిఎస్ఃలకు ఎరువులు అరకొర కేటాయిస్తున్నారని, అవి కూడా అధికార పార్టీ నాయకుల ఆదేశాల మేరకు రైతులకు సరఫరా చేస్తున్నారని, ఇదే అదునుగా రైతులను డీలర్లు దోచుకుంటున్నారని విమర్శించారు. ఇటీవల వర్షాల కారణంగా పత్తి, కంది పైర్లు దెబ్బతిన్నాయని, బాధిత రైతులకు ఇన్పుట్ సబ్సిడీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతేడాది అతివృష్టి, అనావృష్టి ధరల లేమి కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇప్పటికీ సాయమేమీ ఇవ్వలేదన్నారు. రైతులకు ప్రభుత్వ బ్యాంకుల నుండి పంట రుణాలు మంజూరు చేయించాలని కోరారు.

రైతుల్ని పొక్లెయిన్లతో తోసేసి.. పొలం నుండి గెంటేసి..

(మొదటి పేజీ తరువాయి)

రైతులు జమలయ్య, శరత్ కుమార్ కన్నీటి పర్యంతమయ్యారు. తమ భూములను ఆక్రమించుకోవద్దని, నిర్మాణాలు చేయవద్దని అడ్డుకోబోయిన తనను పొక్లెయిన్లతో తోసేసి పొలంలోంచి గెంటేశారని వాపోయాడు. ల్యాండ్ పూలింగ్‌లో భూములివ్వని కొంతమంది రైతులు కోర్టులను ఆశ్రయించారని చెబుతున్నా పట్టించుకోకుండా గ్రామానికి చెందిన కొంతమంది అధికార పార్టీ నాయకుల అండదండలతో అక్రమాలకు తెగబడుతున్నారని జమలయ్య, శరత్ కుమార్ మండిపడ్డారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

యూరియా వాడకంపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు సోమవారం మండ లంలోని లింగంగుంట్ల గ్రామంలో యూరియా వాడకంపై రైతులకు అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ యూరియాని అనవసరంగా కొనుగోలు చేసి ఇళ్లల్లో నిల్వ పెట్టుకోరాదని తెలిపారు. పల్నాడు జిల్లాలో యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయని, రైతులు ఎవరు అనవసరంగా ఆందోళన చెందవద్దని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం నుండి వి. హనుమంతరావు, ఏడిఏ కెవి శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి ఐ.శాంతి, వ్యవసాయ విస్తరణ అధికారులు బ్రహ్మయ్య, హరి వినయ్, సామంత్ రెడ్డి, గ్రామ నాయకులు మహానంది రెడ్డి పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులకు వ్యతిరేకంగా ర్యాలీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెం గ్రామంలోఏపి మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో "టొబాకో ఫ్రీ జనరేషన్" పేరు న స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలిలో మానవహారంగా నిల బడి ప్రదర్శించిన ప్లకార్డులు, నినాదాలు నిరక్షరాస్యులకు సైతం పొగాకు పట్ల అవగాహన కలిగేటట్లు చేశాయి. ప్రిన్సి పాల్ డాక్టర్. బి.రవి నాయక్ మాట్లాడుతూ పొగాకును ఏ రూపంలో తీసుకున్నా మానవులకు హాని చేస్తుందనీ, పొగాకు ను తాగడం వలన తాగిన వ్యక్తే కాక, చుట్టుపక్కల వారు అనారోగ్యానికి గురవుతారనీ, కుటుంబాలు చిన్నా భిన్నామవటమే కాకుండా క్యాన్సర్ బారిన పడతారన్నారు. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలన్నారు.

అమరకళాకారుల సంస్మరణ సభలు జరపండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అమర కళాకారుల సంస్మరణ సభలు ప్రజానాట్యమండలి సాంస్కృతిక సంస్థలు నిర్వ హించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావు అన్నారు. సోమవారం సత్తెనపల్లి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సభకు ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్ సభకు అధ్యక్షత వహించారు. లక్ష్మీ చెన్నకేశవ మాట్లాడుతూ ప్రజా నాట్య మండలి వ్యవస్థాపకులు డాక్టర్ గరికపాటి రాజారావు, ప్రముఖ రచయితలు సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు, రక్తకన్నీరు నాగభూషణం, లక్ష్మీ పెరుమాళ్ళు, కోడూరు అచ్చయ్య, సంగీత దర్శకులు సి. మోహనదాస్, తాతినేని చలపతిరావు, వి. మధుసూదన రావు, కోగంటి గోపాలకృష్ణ, ఆచార్య ఆత్రేయ, వీరమాచనేని సరోజిని, తాపిరాజమ్మ, విశాలాంధ్ర సౌమిత్రి, తమ్మారెడ్డి కృష్ణమూర్తి, తాపీ ధర్మారావు, ప్రముఖ సినీ రచయిత బొల్లి ముంత శివరామకృష్ణ, ప్రజానాట్యమండలి అభ్యున్నతికి జీవితాంతం కృషి చేశారని వారి సంస్మరణలు నిర్వహించడం ప్రజా నాట్య మండలి కర్తవ్యంగా భావించాలి అన్నారు. సమా వేశంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ డిఆర్ మస్తాన్, ఆర్.కోటే శ్వరరావు, ఏ రమేష్, జి.రాజు, ఒంటి పులికిరణ్ పాల్గొన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి - పెదకాకాని

సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, డిజిటల్ దాడుల నుండి వ్యక్తులను, వ్యాపారాలను ప్రభుత్వ సంస్థలను కాపాడటంలో సైబర్ భద్రత చాలా ముఖ్యమైనదని సిస్కో సంస్థ సౌత్ ఆసియా హెడ్ ఇషాందర్ సింగ్ తెలిపారు. సోమవారం వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ వర్సిటీలో ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ, సిస్కో ఆధ్వర్యంలో రాష్ట్రంలోని సాంకేతిక అధ్యాపకులకు సైబర్ సెక్యూరిటీ మరియు నెట్వర్క్ అంశాలపై శిక్షణా తరగతులు ప్రారంభించారు. సెప్టెంబర్ 8 నుండి 12 వతారీఖు వరకూ ఐదు రోజులు లు నిర్వహించనున్న ఈ తరగతులను సిస్కో సంస్థ సౌత్ ఆసియా హెడ్ ఇష్యందర్ సింగ్, ఏపీఎస్ఎస్డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.అనీల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇష్యందర్ సింగ్ మాట్లాడుతు ఆర్థిక లావాదేవీలను సైబర్ సెక్యూరిటీ సురక్షితం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వివిఐటియూ రిజిస్ట్రార్ డాక్టర్



మాట్లాడుతున్న ఇష్యందర్ సింగ్

వై.మల్లికార్జునరెడ్డి, అకడమిక్ డీన్ డాక్టర్ కె.గిరిబాబు, ఎఫ్ఎఎస్ఎస్డీసీ జనరల్ మేనేజర్ జి.కిషోర్ కుమార్, సీమన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ డాక్టర్ రావెల నవీన్, ప్రోగ్రామ్ సంధానకర్త డాక్టర్‌పుట్ట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో సెల్ టవర్ ఎక్కి యువకుడు హల్‌చల్

ప్రజాశక్తి - తెనాలి

మద్యం మత్తులో సెల్‌టవర్ ఎక్కి ఓ యువ కుడు హల్చల్ చేశాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పాండురంగ పేటకు చెందిన అశోక్ గతంలో బొబ్బిలి ప్రాంతం నుండి తెనాలి వచ్చి తాపీ పనులకు వెళుతుంటాడు. ఓ మహిళతో సహజీవనం చేస్తున్నాడు. స్థానికంగా మరో బాలిక ను ప్రేమించానని ఆమెతో పెళ్లి చేయాలని కోరుతూ సోమవారం ఉదయం 10 గంటల సమయంలో సెల్ టవర్ ఎక్కి నానా హడావుడి చేశాడు. మద్యం మత్తులో ఉన్న అశోక్ ఎంత మంది నచ్చచెప్పినా ఒంటిగంట వరకు టవర్ దిగలేదు. చివరికి త్రీ టౌన్ పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో టవర్ దిగివచ్చిన అశోక్‌కు స్థానికులు దేహశుద్ధి చేశారు. పోలీసులు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ తరలించి, విచారణ చేపట్టారు.

రైలు నుంచి జారిపడి ఒకరు మృతి

ప్రజాశక్తి - తెనాలి

రైలు నుంచి జారిపడి వ్యక్తి మతి చెందిన ఘటనపై తెనాలి జిఆర్‌పి ఇన్చార్జి ఎస్సై ఎల్ సర స్వతి కేసు నమోదు చేశారు. సోమవారం గుర్తు తెలి యని వ్యక్తి మృతదేహం తెనాలి-బాపట్ల రైలు మార్గంలో ఉన్నట్లు సమాచారం అందడంతో ఘటనా స్థలాన్ని జిఆర్పి సిబ్బంది పరిశీలించారు. సుమారు 40 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి రైలు నుంచి జారిపడి మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE. No. 52 /2022

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Chilakaluripet Branch,
Rep. By it's Assistant Division Manager,
...Disputant

And

Borra Peda Koteswara Rao **& Others**
...Opponents

Notice to Opponents 1 TO 7

1.Borra Peda Koteswara Rao, S/o. Manikyam, Aged About:45 Years, R/o. D.No.7-142, Kandlakunta, Narasaraopet Palanadu District. **(Opponent-1)**
2.Kota Pitchi Babu, S/o.Chinna Veeraiah, Aged About:45 Years, R/o.D.No.3-105, Main Road, Kanaparru, Narsaraopet Palanadu District. **(Opponent-2)**
3.Patan Masthanvalli, S/o.Mastan, Aged About:51 Years, R/o.D.No.2-85/1, Ikkuru Near Church, Narsaraopet Palanadu District. **(Opponent-3)**
4.Borra Srikanth, S/o.Borra Peda Koteswara Rao,R/o.D.No.7-142, Kandlakunta, Narsaraopet Palanadu District. **(Opponent-4)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 20-09-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Narasaraopet Palnadu District.On **20-09-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:20-09-2025

J.SRINIVASA REDDY.,
Advocate
NARASARAOPET

సంపూర్ణ అక్షరాస్యత ద్వారానే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-పెదనందిపాడు

సంపూర్ణ అక్షరాస్యత ద్వారానే అభివద్ధి సాధ్యమని, సంపూర్ణ అక్షరాస్యతను సాధించుటకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు గేరా మోహనరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా పెదనందిపాడు, శాఖ గ్రంధాలయం నందు నిర్వహించిన అక్షరాస్యత దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోహనరావు మాట్లాడుతూ అక్షరాస్యత సాధనలో ముందున్న అనేక దేశాలు అభిటద్ధి చెందాయని తెలిపారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనకు ప్రభుత్వంతో పాటు, ఎన్జీవోలు, మేధావులు, ప్రజలందరూ తమ వంతు పాత్రను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహకులు డి శివ నాగేశ్వరరావు, కే.అశోక్, మోహన్, అనిల్, సురేష్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE. No. 125 /2021

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Chilakaluripet Branch,
Rep. By it's Assistant Division Manager,
...Disputant

And

Manukonda Veera Reddy **& Others**
...Opponents

Notice to Opponents 1 TO 7

1. Manukonda Veera Reddy ,S/o Koti Reddy, D. No 4-24/1, Manukonda Varipalem , Chilakaluripet , Guntur. Business Sai Meghana Finance & Auto Consultancy at Chilakaluripet Guntur District. **(Opponent-1)**
2.Peruboina Chalapathi Rao ,S/o Saidulu D.no LIG-178, Housing Board Colony , Guntur.W/as Driver , APSRTC , Chilakaluripet Guntur District. **(Opponent-2)**
3.Sangula Ananda Rao, S/o Rattaiah, D.No : 33-48, Sanjeeva Nagar, Chilakaluripet ,Guntur.(dt). W/as Driver , APSRTC , Chilakaluripet Guntur District. **(Opponent-3)**
4.Byra Lakshmi Srinivasa Rao ,S/o Brahmanadam, D.no 4-97/3 , Purushothama Patnam , Chilakaluripet , Guntur . W/as Assistant Depot Clerk , APSRTC , Chilakaluripet Guntur District. **(Opponent-4)**
5.Banavathu Chinna Naik, S/o Lakshma Naik , D. No. - 676/2 , Sugali Colony, chilakaluripet , Guntur. W/as Driver , APSRTC , Chilakaluripet Guntur District. **(Opponent-5)**
6.Kommineni Syam Babu, S/o Koteswara Rao (Late) , D.No. 3-212/1 , Pandaripuram ,Chilakaluri pet , Guntur. Local R/o plot no : 402 , Saisadan appartment , Near RTC Bus stand , Chilakaluripet. W/as Junior Assistant , ZP High School , Eddanapudi , Prakasam District. **(Opponent-6)**
7.Cherukuri Peda Ankarao , S/o Pichaiah , R/o ,Karichola Post, Near RCM Church , Edlapadu (M) ,Guntur. W/as Conductor in APSRTC Chilakaluripet Guntur District. **(Opponent-7)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 20-09-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Narasaraopet Palnadu District.On **20-09-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:20-09-2025

J.SRINIVASA REDDY.,
Advocate
NARASARAOPET

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE. No. 91/2023

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Chilakaluripet Branch, Rep. By it's Assistant Division Manager,
...Disputant

And

Gorrepati Koti Rathnam **& Others**
...Opponents

Notice to Opponents 1 TO 7

1. Gorrepati Koti Rathnam, W/o. Atchyutha Rao, Aged about 63 Years, R/O. D.No: 13-2- 95, Venkata Reddynagar, Narasaraopet, Guntur Dist. **(Opponent-1)**
2. Punuri Ananda Rao, S/o. Prakasa Rao, Aged about 45 Years, R/O. D.No: 13-2- 101, Venkata Reddy nagar, Near lions Club School, Narasaraopet, Guntur Dist. **(Opponent-2)**
3. Gorrepati Atchyutha Rao, S/o. Rama Swamy, Aged about 70 Years, R/O. D.No: 13-2- 95, Venkata Reddy nagar, Narasaraopet, Guntur Dist. **(Opponent-3)**
4. Savala Venkata Ravi Kumar, S/o. Venkateswariu, Aged about 44 Years, R/O. D.No: 6- 85, Krosuru, Guntur Dist. **(Opponent-4)**
5. Garnepudi Syam Kumar, S/o. Koteswara Rao, Aged about 44 Years, R/O. D.No: 5- 310, R.T.C Colony, Chilakaluripet, Guntur Dist. **(Opponent-5)**
6. Sirikonda Saidulu, S/o. Narayana, Aged about 39 Years, R/O. D.No: 12-244, kamala Nagar, Nereducharla, Nalgonda Dist. **(Opponent-6)**
7. Repudi mallikarjuna Rao, S/o. Rathanm, Aged about 43 Years, R/O. D.No: Plot No: 301, Sai kala Residency, 9th Lane, A.T Agraharam, Guntur Dist. **(Opponent-7)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 20-09-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Narasaraopet Palnadu District.On **20-09-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:20-09-2025

J.SRINIVASA REDDY.,
Advocate
NARASARAOPET

IN THE COURT OF THE HON'BLE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION), GUNTUR
O.S.No:1377/2023

Between:
Koka Sarojini .....Plaintiff

And

Manchineni Naga Malleswari ....Defendant

To
Manchineni Naga Malleswari ,D/o (Late) Nageswara Rao, aged about 41 years, D.No: 36-19-1283, 3/1 Vasantharaya puram, Guntur, Andhra Pradesh-522002.

పై నెంబర్ దావా లో మహారాజశ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారాను మరియు పోస్ట్ ద్వారాను సమన్లు పంపినను, మీరు కావాలని తీసుకొనక కాలయాపన చేయుచున్న కారణంగా, మీకు సమన్లు నిమిత్తం పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియచేయమని శ్రీ కోర్టు వారు I.A. No. 807/2025 లో ది. 29-07-2025 న ఉత్తర్వులు ఇచ్చియున్నారు . కావున మీరు ది. 23 -09 -2025 న ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు గాని మీ తరపు ప్లీడర్ గారు గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియచేయడమైనది.

వాయిదా తేది :23/09/2025

కరణం లక్ష్మీ కొండలరావు
వాది తరపు న్యాయవాది,
గుంటూరు.
సెల్ :78926 19568

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు, చిలకలూరిపేట.
IA 2548/2024 IA 2549/2024
in OS 286/2023

బిట్వీన్:
తూబాటి లహరి మరియు వగైరా
... పిటీషనర్లు / 2 మరియు 3వ ప్రతివాదులు

ఎదిరి

జూలకంటి వెంకట దిలీప్ మరియు వగైరా
... రెస్పాండెంట్స్

2) తూబాటి నాగేశ్వరమ్మ, W/o వెంకటేశ్వర్లు,
4వ బ్లాక్, ఆర్‌టిసి కాలనీ, చిలకలూరిపేట.
.... 2వ రెస్పాండెంటు /1వ ప్రతివాది

పై నెంబరు గల దావాలోని IA 2548/2024 మరియు IA 2549/2024 నందు మీరు 2వ రెస్పాండెంటు /1వ ప్రతివాది అయివున్నారు. శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం పై తెలిపిన రెండు ఐ.ఏ.ల నందు శ్రీ కోర్టు నుండి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ బుద్ధిపూర్వకంగానే తీసుకొన కుండా కాలయాపన చేయుచున్నారు. అందువలన సదరు IA 2548/2024 మరియు IA 2549/2024 ది.24-09-2025న వాయిదా అయివున్నదని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియపరచటమైనది. సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టునకు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుప వలయును. లేనిచో పై తెలిపిన దావాలోని IA 2548/2024 మరియు IA 2549/2024 ను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచటమైనది.

వాయిదాతేది :24-09-2025

ఇట్లు
పిటీషనర్ల తరపు అడ్వకేటు,
జి.శివరామకృష్ణ,
చిలకలూరిపేట. సెల్ నెం. 8801346767

यूनियन बैंक ऑफ इंडिया / **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ

కొరిటెపాడు బ్రాంచి-03141
హరి హర మహల్ ఎదురుగా, కొరిటెపాడు, గుంటూరు-522007
ఫోన్: 0863-2251683.

డిమాండ్ నోటీసు

Notice under Sec.13(2) read with Sec.13(3) of Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002.

ఋణగ్రహీత(లు)/అప్లికెంట్(లు): శ్రీ గళ్ళ సుమంత్, తండ్రి: గళ్ళ వెంకట నాగేంద్ర ప్రసాద్, చిరునామా: ఫ్లాట్ నెం. 102, బి బ్లాక్, మొదటి అంతస్తు, శివ గ్రీన్ వ్యాలీ అపార్ట్‌మెంట్, గోరంట్ల, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522034. ప్రత్యామ్నాయ చిరునామా: 29-177-21, సాయి అపార్ట్‌మెంట్స్, ఎస్.బి.ఐ కాలనీ, నంద్యాల, కర్నూలు జిల్లా- 518501. **సహ-దరఖాస్తుదారు(లు): శ్రీ గళ్ళ వెంకట నాగేంద్ర ప్రసాద్,** తండ్రి: గళ్ళ రామయ్య, చిరునామా: ఫ్లాట్ నెం. 102, బి బ్లాక్, మొదటి అంతస్తు, శివ గ్రీన్ వ్యాలీ అపార్ట్‌మెంట్, గోరంట్ల, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522034. ప్రత్యామ్నాయ చిరునామా: 29-177-21, సాయి అపార్ట్‌మెంట్స్, ఎస్.బి.ఐ కాలనీ, నంద్యాల, కర్నూలు జిల్లా-518501.

ఫెసిలిటీ రకం	ఎన్.పి.ఏ ది.16.08.2025 నాటికి ఉన్న బకాయి	వర్తించని వడ్డీ	మొత్తం బకాయి
Housing Loan 160830100008540	Rs.16,02,852.89	Rs. 38,976/-	Rs.16,41,828.89

గౌరవనీయులైన సర్/మేడమ్,

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) తో చదవబడే సెక్షన్ 13(3) క్రింద **ది. 21-08-2025**వ తేదీన అధీకృత అధికారి మీకు చెందిన లోన్ ఖాతా/ల లోని బకాయిలను తిరిగి చెల్లించమని మీరు చివరిగా తెలిపిన చిరునామాకు నోటీసును అందిచలేకపోయాము. కాబట్టి చెప్పబడిన డిమాండ్ నోటీసులోని విషయాలను ఈ వార్తా పత్రికలో ప్రచురిస్తున్నాము. మీరు పొందిన క్రెడిట్ సౌకర్యాలు / ఋణ సౌకర్యాలను **ది. 16-08-2025**న నిరర్థక ఆస్తి (**NPA**) గా పరిగణిస్తున్నాము. మీరు ఋణాన్ని పొందినప్పుడు ఋణపత్రాలను అమలు చేసి బ్యాంక్‌కు అనుకూలంగా భద్రతా ఆస్తిని సృష్టించారు. క్రెడిట్ సౌకర్యాలు మరియు సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. **ది. 21-08-2025** నాటికి బకాయి మొత్తం **రూ. 16,41,828.89/-** (అక్షరాలా పదహారు లక్షల నలభై ఒక్క వేల ఎనిమిది వందల ఇరవై ఎనిమిది రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే).

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా: గుంటూరు జిల్లా, కొరిటెపాడు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, గోరంట్ల, డి.నెం. 51/1 లో ఉన్న "శివ గ్రీన్ వ్యాలీ" నివాస అపార్ట్‌మెంట్‌లో మొత్తం 13080.39 చ.గజాల స్థలంలో 44 చ.గజాల స్థలంలో అవిభాజ్య మరియు అనిర్దిష్ట వాటాతో గల 1100 చ.అడుగుల ప్లింత్ ఏరియా (ఉమ్మడి ప్రాంతం మరియు కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా) గల మొదటి అంతస్తులోని బి-బ్లాక్‌లోని ఫ్లాట్ నెం. 102. స్థలం యొక్క హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం).

ఐటెం-1: తూర్పు: ఇతరుకు చెందిన ఆస్తి, **దక్షిణం:** ఇతరుకు చెందిన ఆస్తి, **పడమర:** మన్నం వీరయ్య గారి ఆస్తి, **ఉత్తరం:** యజమానులు మరియు ఇతరులు వదిలిన 40 అడుగుల రహదారి.

ఐటెం-2: తూర్పు: ఇతరులకు చెందిన ఆస్తి, **దక్షిణం:** యజమానులు వదిలిన 40 అడుగుల రోడ్డు, **పడమర:** విజయ కాటన్ అండ్ జిన్నింగ్ మిల్స్ వారి ఆస్తి, **ఉత్తరం:** రోడ్డు. **ఫ్లాట్ యొక్క హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం) తూర్పు:** ఉమ్మడి కారిడార్, **పడమర:** నేలపై ఉన్న ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం. 103 మధ్య ఉమ్మడి లిఫ్ట్ మరియు ఖాళీ స్థలం, **దక్షిణం:** ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం. 101 మధ్య ఖాళీ స్థలం, ఈ హద్దుల లోపల స్టిల్ట్ మరియు గ్రౌండ్ ఫ్లోర్ పైన ఉన్న మొదటి అంతస్తులోని బి-బ్లాక్‌లో ఫ్లాట్ నెం. 102 నివాస ఫ్లాట్, మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ప్రాంతం కేటాయింపుతో సహా అన్ని హక్కులు మరియు ఇతర సౌకర్యాలు ఉన్నాయి.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13 (2) ప్రకారం పైన పేర్కొన్న **ది. 21.08.2025** నాటికి **రూ. 16,41,828.89/-** (అక్షరాలా పదహారు లక్షల నలభై ఒక్క వేల ఎనిమిది వందల ఇరవై ఎనిమిది రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే) మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలసి ఉంటుంది. మీరు దానిని పాటించడంలో విఫలమైతే, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద ఉన్న అన్ని లేదా ఏవైనా హక్కులను వినియోగించుకోవడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ అయినటువంటి మేము అర్హులము. చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, నోటీసు అందిన తేదీ నుండి మీరు పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు బ్యాంక్ ముందస్తు అనుమతి లేకుండా బదిలీ చేయకూడదు. సెక్యూర్డ్ ఆస్తులను అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను దయచేసి గమనించగలరు.

తేది : 21.08.2025 **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE. No. 51 /2022

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd, Chilakaluripet Branch,
Rep. By it's Assistant Division Manager,
...Disputant

And

Addanki Bhaskara Rao **& Others**
...Opponents

DD Notice to Opponents 1 TO 6

1.Addanki Bhaskara Rao, S/o Nageswara Rao, aged about 35 years, R/o D.No:5-49, Kummari Bazar, Yaddanapudi,Prakasam Dist. **(Opponent-1)**
2.Pallepogu Ravi, S/o Poul, aged about 36 years, R/o D.No:6-62, S.C Colony Yaddanapudi,Prakasam Dist. **(Opponent-2)**
3.Talluri Kumar babu, S/o Punnaiah, aged about 36 years, R/o D.No:5-101, S.C Colony, Konanki,Prakasam Dist. **(Opponent-3)**
4.Komera Subbaiah, S/o Anjaneyulu, aged about 33 years, R/o D.No:4-84, Santhi nagar Colony, Rajupalem, Prakasham-Dist. **(Opponent-4)**
5.Shaik Sattar, S/o Mastan, aged about 47 years, R/o D.No:3-109, Yaddanapudi,Prakasam Dist. **(Opponent-5)**
6.Yemineni Siva KUmar, S/o Bhavannarayana, aged about 34 years, R/o D.No:26-45-6/A, 1/3 Lane, Venkataramana Colony, Guntur. **(Opponent-6)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 20-09-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Narasaraopet Palnadu District.On **20-09-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:20-09-2025

J.SRINIVASA REDDY.,
Advocate
NARASARAOPET

CHILAKALURIPET MUNICIPALITY

Roc.No:-370/Works/2022/E1 **Date: 08.09.2025**

E-Procurement Notice

I 1. Number of Works: 5 **2. Estimate Contract Value : Rs. 38,58,380/-**
3. Name of Work: Construction of CC drains at various places in Chilakaluripet Municipality under PAUDA grant
4. Bid Document down loading starting date: 09.09.2025 11.00 AM
5. Last date and time for receipt of Bids: 16.09.2025 04.00 PM
6. Opening date and time :16.09.2025 04.30 PM

Corrigendums Notice

1. Number of Works: 39 (New-36 & Recall-3)
2. Estimate Contract Value : Rs.2,51,53,794 /-
3. Name of Work: Providing CC Road, Construction of CC drains and RCC culverts, BT patch works, Providing 110mm HDPE Pipe line and various sin Works in Chilakaluripet Municipality under BPS LRS Grant, General funds
4. Bid Document down loading starting date: 30.08.2025 11.00 AM
5. Bid Dcoument Download END date
: From: 06.09.2025 04.00 PM TO: 12.09.2025 04.00 PM
6. Bid Submission Closing Date: From: 06.09.2025 04.30 PM TO: 12.09.2025 04.30 PM
7. Name and Address of the Office : Sri P.Srihari babu, Commissioner,
Chilakaluripet municipality,Chilakaluripet
Phone: 08647-253994, 9849906585

Sd/- Commissioner
Chilakaluripet Municipality

ఆర్థిక అవస్థల్లో ఆటో కార్మికులు

- ఏడాదికి రూ.30 వేల సాయం కోసం గ్రీవెన్స్‌లో వినతి
- మోటారు వాహన చట్టం-2019 చట్టం రద్దు కోసం డిమాండ్



డిఆర్ఒకు వినతిపత్రం ఇస్తున్న ఆటో కార్మికుల, నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో నష్టపోతున్న తమను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.30 వేలు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని, 2019 మోటారు వాహన చట్టంలో ఉన్న హిట్ అండ్ రన్ సెక్షన్ 106/1, 106/2 రద్దు చేయాలని ఆటో కార్మికులు కోరారు. ఈ మేరకు ఆటో, ట్రాలీ ఆటో, మినీ గూడ్స్ వెహికల్స్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందనలో జిల్లా రెవిన్యూ అధికారి మురళికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.హరిపోతురాజు మాట్లాడుతూ నూతన మోటర్ వాహనాలు సవరణ చట్టం-2019 వల్ల చిన్న చిన్న సమస్యలకే డ్రైవర్లకు పెద్ద శిక్షలు వేసే అవకాశం ఉన్నదన్నారు. బిఎన్ఎస్ఎస్ చట్టం 106/1 మరియు 106/2ల వల్ల చిన్నచిన్న తప్పులకు డ్రైవర్లకు లైసెన్స్ రద్దు చేయడం వంటి శిక్షలు చట్టాలలో పొందుపరిచారని, వాటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జనరల్ ఇన్సూరెన్స్ భారాలు రవాణా రంగ కార్మికుల మీద అధికంగా విధిస్తున్నారని, ఇన్సూరెన్స్ ప్రీమియం రేట్లను తగ్గించాలని కోరారు. ఇప్పటికే ప్రైవేటు ఫైనాన్స్ చేతులలో చిక్కుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో కార్మికులకు బాడుగలు తగ్గి మరింత సమస్యలు వచ్చాయని, వీటిని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో షేక్ సిలార్ మసూద్, మస్తాన్‌వలి, ఎస్.వెంకటేశ్వరరాజు ఉన్నారు.



ఎరువుల కొరత రానివ్వొద్దని వినతి

ప్రజాశక్తి - కారంపూడి

రైతులకు సరిపడా అందించాలని, సిపిఐ, రైతుసంఘం నాయకులు కోరారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేసి వినతిపత్రం ఇచ్చారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా చూడాలని, రైతులకు కొరత రానివ్వొద్దని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు షేక్ సైదా, ఎం.చిన్న కోటిరెడ్డి, ఐ.శ్రీను, జి.శ్రీనివాసరావు, సుభాని, హనుమంతరావు పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్‌లో ఐసిసి కమిటీ

ప్రజాశక్తి - యడ్లపాడు

పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, గృహహింస నుండి రక్షణ తదితర అంశాలపై మండలంలోని వంకాయలపాడు ఎన్ఎస్ఎస్ టెక్స్‌టైల్ కంపెనీలో ఐడిసిఎస్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కల్పించారు. మిషన్ సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా సిడిపిఒ జి.శాంతకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలు, గర్భిణులు, చిన్నారులు హక్కులపై అవగాహన కల్పించారు. గృహహింస నుండి మహిళల రక్షణపై ఓవీసీ సోషల్ కౌన్సిలర్ ఎం.సంగీత అవగాహన కల్పించారు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై లీగల్ కౌన్సిలర్ కె.వాణిశ్రీ వివరించారు. ఈ సందర్భంగా అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ - ఐసిసి)ని ఏర్పాటు చేశారు. అంగన్వాడీ సూపర్‌వైజర్లు ఆర్.సామ్రాజ్యం, కె.వెంకటరమణ, నిర్మల పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.15 వేల రాయితీ : కమిషనర్

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పురపాలక సంఘ పరిధిలో సొంతిల్లుండి వ్యక్తిగత మరుగు దొడ్లు లేని వారు, మరుగు దొడ్లు నిర్మించుకొనుటకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా రూ.15 వేలు సబ్సిడీగా అందిస్తామని మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగలవారు సంబంధిత వార్డు సచివాలయంలో ఎమినిటీస్ కార్యదర్శిని సంప్రదించి, దరఖాస్తు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డులను ఈనెల 17వ తేదీలోపు అందించాలని సూచించారు.

పేదరికాన్ని చదువుతో జయించండి

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఎమ్మెల్యే అరవిందబాబు - మరమ్మతులకు శంకుస్థాపన



తరగతి గదిలో విద్యార్థులతోపాటు కూర్చున్న ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్దేశింపబడుతుందని, ఉపాధ్యాయులు పాఠ్యాంశాల బోధనలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్ తిలక్ ప్రభుత్వ పాఠశాలను ఆయన సోమవారం సందర్శించారు. పాఠశాలలో రూ.6 లక్షలతో భవన మరమ్మతులకు శంకుస్థాపన చేశారు. అనంతరవం పాఠశాల పరిసరాలను పరిశీలించి, మౌలిక సౌకర్యాల గురించి హెచ్ఎం జి.వెంకట రమణారావుతో చర్చించారు. విద్యార్థులతోపాటు కూర్చుని, వారితో కొద్దిసేపు మాట్లాడి గణితంలో కొన్ని అంశాలను బోధించారు. విద్యలో నిబద్ధత, క్రమశిక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్య అభ్యసించినప్పుడే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా నిరుపేదలని, చదువుద్వారా ఆ పేదరికాన్ని జయించాలని ఉద్బోధించారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

తారురోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

రొంపిచర్ల నుండి కర్లగుంటకు రూ.2 కోట్ల ఉపాధి హామీ నిధులతో తారురోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసి రోడ్ల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరిన నేపథ్యంలో తొలి విడతగా రూ.5 కోట్లు మంజూరయ్యాన్నారు. రూ.3 కోట్లతో త్వరలో మరో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు పి.నాగిరెడ్డి, జి.సురేష్, నాయకులు కె.బ్రహ్మయ్య, వి.వెంకటకిషోర్, సిహెచ్.సుబ్బారావు, పి.జగ్గయ్య, పి.కోటేశ్వరరావు, ఎం.రామారావు పాల్గొన్నారు.



ప్రజలకు అందుబాటులో సచివాలయ ఏర్పాటు కోసం వినతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పట్టణంలోని 21, 22 వార్డుల ప్రజలకు సచివాలయాన్ని ఆ అవార్డుల పరిధిలోనే ఏర్పాటు చేయాలని సిపిఎం సత్తెనపల్లి పట్టణ కార్యదర్శి ధరణికోట విమల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వారు సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. ఆనంద కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. విమల మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న 21, 22 వార్డులకు సంబంధించిన సచివాలయాన్ని రెండు కిలోమీటర్ల దూరంలోని వెంకటపతి కాలనీలో ఏర్పాటు చేశారన్నారు. వెంకటపతికాలనీ ప్రాంతానికి చెందిన సచివాలయం మున్సిపల్ కార్యాలయం సమీపంలోని కమ్యూనిటీ బిల్డింగులో ఏర్పాటు చేశారని చెప్పారు. 21, 22 వార్డుల సచివాలయం సమీపంలో కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేయాలని, కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సచివాలయాన్ని వెంకటపతి కాలనీలో ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై గత ప్రభుత్వంలో అధికారులు, ప్రజాప్రతి నిధులకు పలుమార్లు విన్నవించామని గుర్తు చేశారు. కార్యక్రమంలో జె.రాజకుమార్, సిహెచ్ పావని, బి.కొండ, ఎస్.సింధు, పి.శివ, కె.సుధారాణి, ఎం.శివ, జె.నిర్మల, అరుణ, కోటేశ్వరి, రమణ, డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల అతివినియోగం వల్లే చీడపీడలు

ప్రజాశక్తి - వినుకొండ



రసాయన ఎరువులు వినియోగాన్ని తగ్గిస్తూ, జీవన ఎరువులు, నానో ఎరువులు వాడకం రైతులకు మేలని మండల వ్యవసాయ అధికారి జి.వరలక్ష్మి తెలిపారు. మండలంలోని నరగాయపాలెం రైతుసేవా కేంద్రంలో రైతులకు వివిధ పంటలకు యూరియా వాడకంపై సోమవారం అవగాహన కల్పించారు. ఏవో మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడకం తగ్గించడం వల్ల నేలలో సేంద్రియ కర్బన శాతం పెరగటంతో పాటు రైతులకు ఖర్చు తగ్గి, నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. పంటలను ఆశించే చీడపేడలకు అధిక రసాయన ఎరువుల వాడకమే కారణమని చెప్పారు. పొగాకు సాగు కాకుండా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. ఉద్యాన అధికారి నబీ రసూల్ మాట్లాడుతూ మిరప సాగులో అధిక మోతాదులో యూరియా వాడినప్పుడు పచ్చదనం పెరిగి చీడపీడలు ఆశించి, దిగుబడులు తగ్గుతాయని అన్నారు. భూసార పరీక్ష ఫలితం ఆధారంగా ఎరువులు వినియోగించాలని సూచించారు. ఉద్యాన పంటలకు ప్రభుత్వం వారు కల్పించే రాయితీలను వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ ఆరిఫ్, గ్రామ ఉద్యాన సహాయకులు గురునాథం పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్యను పెంచిన నలుగురు టీచర్లకు సత్కారం

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని కనపర్రు ఎంపీపీ బిపిఆర్ పాఠశాలలో సోమవారం నలుగురు ఉపాధ్యాయులను సన్మానించినట్లు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాజ్యలక్ష్మి తెలిపారు. 23 మంది విద్యార్థులున్న పాఠశాలను 67 మంది విద్యార్థులు చేరే విధంగా ఉపాధ్యాయులు కృషి చేశారని, వారి నిబద్ధత నైపుణ్యం, అంకితభావం పాఠశాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. పాఠశాలను మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. సత్కారం అందుకున్న వారిలో జవహర్లాల్, గురునాథం, శంకరయ్య, యశోద ఉన్నారు.



ఎంఎఎం కాలేజీలో ఘనంగా ఫిజియోథెరపీ దినోత్సవం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని ఎంఎఎం కళాశాలలో సోమవారం ఫిజియోథెరపీ దినోత్సవం నిర్వహించారు. కళాశాల చైర్మన్ రామ శేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య ఙృథ్వి రాజు ముఖ్య అతిథులుగా మాట్లాడారు. ఫిజియోథెరపీ అంటే పెయిన్ మేనేజ్మెంట్ అని, ఆటలు ఆడేటప్పుడు, ఏదైనా సర్జరీ తర్వాత, వయసు రీత్యా వచ్చే నొప్పులను కూడా ఫిజియోథెరపీ చేయించుకొని ఉపశమనం పొందవచ్చని చెప్పారు. ఫిజియోథెరపీ చేసిన వారికి స్థానిక, జాతీయ, అంతర్జాతీయ అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయని ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ మాచినేని ప్రసాద్‌రావు, ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సాదినేని రామారావు, లా కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కందుల వీరబ్రహ్మం, బీఈడీ ప్రిన్సిపల్ రవీంద్ర పాల్గొన్నారు.



పారిశుధ్య సమస్యను పరిష్కరించాలి

ప్రజలు రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలి : సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ



గుండి మెడలో మెడింగ్ జూనియర్ కాలేజీ వద్ద మురుగునీరు పరిశీలిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, తదితరులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

పారిశుద్ధ్యం సక్రమంగా లేకుండా, రోడ్లపైకి వచ్చి చేరుతున్న మురుగు నీరును అరికట్టి, మురుగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులతో కలిసి ఆయన సోమవారం గుండిమెడ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ గ్రామంలో పూర్తిస్థాయిలో డ్రెయినేజీ వ్యవస్థ లేనందున, మురుగు నీరు పారుదల లేక ఎక్కడికక్కడే నిలిచిపోయి, దోమలు అధికంగా ప్రబలుతున్నాయన్నారు. దీంతో గ్రామంలోని ప్రధాన రహదారిపైకి మురుగునీరు వచ్చి చేరుతోందని, దీనివల్ల ప్రజలు అంటురోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. మెడింగ్ జూనియర్ కాలేజీ వద్ద, కాలేజీ లోపల నుండి ప్రధాన రహదారి పైకి యథేచ్ఛగా మురుగు వచ్చి రోడ్లపైకి చేరడంతో దుర్గంధం వెదజల్లుతూ, దోమలు అధికంగా ప్రబలుతున్నాయన్నారు. స్థానికుల రాకపోకలకు అంతరాయం కలగడమే కాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సచివాలయ అధికారులు మెడింగు జూనియర్ కాలేజీ వద్ద ఉన్న మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. వైద్యగా ఆరోగ్య శాఖ అధికారులు ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే అని జరుపుతారని, దానికి భిన్నంగా గుండి మెడలో పారిశుద్ధ్యం పడకేసిందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, సిపిఎం నాయకులు గుడివాడ సామ్యవాదం, గుండి మెడ కిషోర్, మల్లవరపు సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు శివాజీ

సుందరయ్య కాలనీలో రోడ్లు వేయాలి

ప్రజాశక్తి - పెదకాకాని

స్థానిక సుందరయ్య కాలనీలో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న పేదలు అంతర్గత రోడ్ల లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోడ్లు వేయాలని సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ కోరారు. సోమవారం ప్రజా పరిష్కార వేదికలో అధికారులకు వినతి పత్రం అందించారు. కాలనీ వాసులు అన్ని రకాల పనులు చెల్లిస్తున్నారని, రోడ్లపై నీరు నిలవడంతో దోమలకు ఆవాసాలై కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. సిసి రోడ్లు నిర్మించాలని అధికారులను కోరారు.


విద్యార్థులతో మంత్రి మనోహర్

పాఠశాలలో స్మార్ట్ టాయిలెట్స్ ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలోని పురపాలక సంఘ పాఠశాలలో నెస్లే వారి సహకారంతో రూ. 21 లక్షల రూపాయలతో విద్యార్థుల కొరకు నిర్మించిన స్మార్ట్ టాయిలెట్లను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం ప్రారంభించారు. కొత్తపేట డి.ఇందిరా మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్, చెంచుపేట కోగంటి శివయ్య మున్సిపల్ హై స్కూల్, గంగానమ్మపేట తోటకూర సుబ్బారావు మున్సిపల్ హై స్కూల్‌లో స్మార్ట్ టాయిలెట్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులకు ఇన్స్యూరెన్స్ పాలసీల అందజేత

ప్రజాశక్తి - తెనాలి


పత్రాలను అందిస్తున్న మంత్రి మనోహర్

పారిశుధ్య కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హెల్త్ ఇన్స్యూరెన్స్ పాలసీలను అందించారు. స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యం కోసం పాటుపడుతున్న కార్మికులకు భరోసా కల్పించేందుకు బీమా సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. రూ.5లక్షల విలువైన భీమా ను మంత్రి స్వతహాగా కల్పించటం పట్ల కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ (ఎఫ్ఎసి) పి.శ్రీకాంత్, తహాశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, ఎంహెచ్ఓ ఎం.ఏసుబాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.

కార్మికులు సంఘటితంగా ఉండి పోరాడాలి : సిఐటియు

ప్రజాశక్తి - మంగళగిరి


మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు చెంగయ్య

కార్మిక వర్గం సంఘటితంగా ఉండి శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్.ఎస్.చెంగయ్య అన్నారు. సోమవారం క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ విస్తృత సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షులు డి.శివ అధ్యక్ష వహించారు. చెంగయ్య మాట్లాడుతూ కార్మికులు సంఘటితంగా ఉండి అనేక సమస్యలను ఇప్పటివరకు పరిష్కరించుకున్నారని తెలిపారు. వేతనాలు పెంచుకోవడం, పిఎఫ్ సాధించుకున్నారని చెప్పాయి. అయితే భవిష్యత్తులో వేతనాలు పెంపు కోసం ఉద్యమం చేయాల్సి వస్తుందన్నారు. అందుకు కార్మికులు సంఘటితంగా ఉండి సాధించు కోవాలని కోరారు. విశాఖపట్నంలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయడానికి కృషి చేయాలని కోరారు. జనవరి 4వ తేదీన విశాఖపట్నంలో జరిగే భారీ బహిరంగ సభకు మంగళగిరి ప్రాంతం నుండి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డి.శివ, కార్యదర్శిగా ఎం.రవి, సహాయ కార్యదర్శిగా ఆర్.కృష్ణ ఎన్నికయ్యారు.

స్థలం అక్రమ రిజిస్ట్రేషన్ చేశారు

కలెక్టర్‌కు, ఎస్పీకి వినతి

ప్రజాశక్తి - పెదకాకాని


కోటేశ్వరమ్మ

తమ స్థలం అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని స్థానిక యాదవపాలెంకు చెందిన దానబోయిన కోటేశ్వరమ్మ సోమవారం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్‌ను ఆశ్రయించింది. తమ వంశపారంపర్యంగా వస్తున్న భూమిని కుట్ర పూరితంగా నల్లపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ చేశారని, ఇదేమిటి అని అడిగితే మాపైనే దాడులకు దిగుతున్నారని, తమకు రక్షణ కల్పించాలి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోటేశ్వరమ్మ అధికారులు మొరపెట్టు కుంది.

వాలంటీర్ల పనిని సచివాలయ ఉద్యోగులకు కేటాయించొద్దు

ప్రజాశక్తి - కొల్లిపర


వినతిపత్రం అందజేస్తున్న సచివాలయ ఉద్యోగులు

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులుగా నియమితులైన సచివాలయ సిబ్బంది ఆత్మగౌరవంతో విధులు నిర్వర్తించే విధంగా చూడాలని, గతంలో వాలంటీర్లు పనిచేసే క్లస్టర్లను సచివాలయ సిబ్బందికి బదలాయించడం, క్లస్టర్లలో పని చేయించుకోవడం అనే విధానాన్ని వెనకకు తీసుకోవాలని డెమొక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బండికళ్ళ సతీష్ కోరారు. ఈమేరకు సోమవారం కొల్లిపర మండల ఎంపీడీవో విజయలక్ష్మికి, తహశీల్దార్ సిద్ధార్థకి సచివాలయ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ వివిధ రకాల సర్వేల వలన ఉద్యోగులు సచివాలయం కేంద్రంగా విధులు నిర్వర్తించడానికి , ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించడానికి ఇబ్బందికరంగా ఉందన్నారు. సెలవు దినాల్లో కూడా సర్వేలను త్వరిత గతిన పూర్తి చేయాల్సి రావడం వలన ఉద్యోగులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని సెలవు దినాల్లో ఈ సర్వేలకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్లు దీన రాజు, డాక్టర్ రాజేష్ నాయుడు, పనింద్ర, ప్రదీప్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అరుణ్ బాబు, భరత్, వెల్ఫేర్ అసిస్టెంట్లు కారుమంచి సుబ్బారావు, కే ఉమామహేశ్వరరావు, గ్రామ సర్వేయర్లు శాంతి, పంచాయతీ కార్యదర్శులు హరిబాబు, మాధురి తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, యూరియా అందించాలి

ప్రజాశక్తి - మంగళగిరి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రైతులకు ఇబ్బందులు రాకుండా ఖరీఫ్ సీజన్‌లో అవసరమైన రసాయన ఎరువులను, యూరియా వంటి వ్యవసాయ ఇన్‌పుట్‌లను సకాలంలో పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ కోరారు. సోమవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి, డిప్యూటీ తహాశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏడాది విత్తనాలు వేసే సమయానికి ఎరువుల కొరత ఏర్పడడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిన్ని తిరుపతయ్య, ఎ.ప్రభాకర్, రైతు సంఘం నాయకులు వై.వెంకటేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, జవ్వాది సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

చేనేత కళాశాల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

ఇండియన్ ఇనిస్టిట్యూల్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, వెంకటగిరి చేనేత కళాశాల సమస్యలు పరిష్కరించాలని చేనేత, జౌళి శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో కమిషనర్ రేఖారాణికు అల్యూమినీ అసోసియేషన్ అధ్యక్షులు గజం శ్రీనివాస్, సభ్యులు సోమవారం వినతిపత్రం అందజేశారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలను తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు బాలకోటేశ్వరరావు, షణ్ముగం, రఘు, రాంబాబు, పూర్ణ చంద్రరావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులధర్నా

ప్రజాశక్తి - మంగళగిరి


ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కార్పొరేషన్ కార్యాలయం గేటు వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం అడిషనల్ కమిషనర్ కె.శకుంతలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ఆప్కాస్‌లో పనిచేస్తున్న 25 మంది పారిశుద్ధ్య కార్మికులను తొలగించడం దారుణమన్నారు. కనీసం వారి కుటుంబ సభ్యులనైనా పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ అధికారులు 60 సంవత్సరాలు నిండినవి అని చెప్పి 25 మందిని కార్మికులను తొలగించడం అన్యాయమన్నారు. వెంటనే అధికారులు వారిని పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 65 సంవత్సరాల వరకు పెంచాలని కోరారు. అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని అన్నారు. రెండు సంవత్సరాల నుండి చెప్పులు, సబ్బులు, పారలు, నూనెలు పారిశుద్ధ కార్మికులకు ఇవ్వడం లేదని వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్.ఎస్.చెంగయ్య, ఎం.రవి, వేముల దుర్గారావు, తాడేపల్లి రూరల్ నాయకులు పల్లె కృష్ణ, సిఐటియు మంగళగిరి పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ, అధ్యక్షులు వై.కమలాకర్, ఫెడరేషన్ నాయకులు వి.వెంగమ్మ, కె.వెంకటేశ్వరమ్మ, వై.శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరించిన సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సబ్ కలెక్టర్ సంజన సింహ సందర్శకుల నుంచి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి ఆరు, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన నాలుగు, మున్సిపాలిటీకి సంబంధించిన రెండు, వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి రెండు, పోలీసు శాఖకు సంబంధించి ఒక అర్జీ దాఖలైనట్లు చెప్పారు. సంబంధిత శాఖలకు అర్జీలను పంపించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో డిఇ శ్రీనివాసరావు ప్రజల నుంచి వివిధ సమస్యలపై రెండు అర్జీలు స్వీకరించారు.

అన్నదాత పోరుకు తరలిరండి

ప్రజాశక్తి - క్రోసూరు

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈనెల 9వ తేదీ ఉదయం 10 గంటలకు సత్తెన పల్లి ఆర్డీవో కార్యాలయం వద్ద జరగనున్న అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతులు, వైసిపి నాయకులు, కార్యకర్తలకు వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, కొండవీటి కోటేశ్వరరావు, క్రోసూరు మండల అధ్యక్షుడు వెలదిఅప్పారావు పిలుపునిచ్చారు. అనంతరం అన్నదాత పోస్టర్‌ను ఆవిష్కరించారు. అచ్చం పేట మండల్ అధ్యక్షుడు చిల్కా చంద్రయ్య బెల్లంకొండఅన్నపురెడ్డి నర్సిరెడ్డి, క్రోసూరు జడ్పీటీసీ జమీలా గపూర్, అనుముల రోషిరెడ్డి, పాశం శ్రీనివాసరెడ్డి, అనుముల కోటిరెడ్డి, షేక్ ఖాదర్, నెల్లూరి చంద్రబాబు, సాయి రెడ్డి, భద్రయ్య, సుంకర శ్రీనివాసరెడ్డి, అడ్డి ముస్తఫా పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గిరిజన ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో జరి గిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరి జన ప్రజలకు అవసరమైన, విద్య, వైద్యం, ఉపాధి రంగాల కోసం ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైఖ్య తరపు నుంచి కృషి చేస్తానన్నారు. సిపిఐ రాష్ట్ర, పల్నాడు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. హైడ్రో ప్రాజెక్ట్‌కు వ్యతిరేకంగా, పోలవరం బాధితుల నిర్వాసితుల కోసం, పల్నాడు జిల్లా ప్రజల జీవనాడి అయిన వరికపూడిశెల ప్రాజెక్టు కోసం ప్రత్యేకమైన కార్యచరణ రూపొందించుకొని ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు.

ఇమ్మానియేలు శతవార్షిక లూథరన్ దేవాలయం క్రోసూరు ఆధ్వర్యంలో ఎల్.వి. ప్రసాద్ కంటి వైద్యశాల సహకారంతో సోమవారం ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. ఆపరేషన్‌కు 65 మందిని, కళ్లజోళ్ల అవసరం ఉన్న 72 మందిని ఎంపిక చేశారు.







వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్, మంగళగిరి డిగ్రీ కళాశాల, నిర్మల జూనియర్ కళాశాలలో జరిగిన ప్రపంచ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమాలు

అక్షరాస్యతతోనే సమాజం, దేశం అభివృద్ధి చెందుతుంది

ప్రజాశక్తి - మంగళగిరి

అక్షరాస్యతతోనే సమాజం, దేశం అభివృద్ధి చెందుతుందని నిర్మల జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వి.వి.ప్రసాద్ అన్నారు. ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా సోమవారం జనవిజ్ఞానవేదిక సాంస్కృతిక విభాగం నవ్యాంధ్ర చైతన్య వేదిక ఆధ్వర్యంలో మంగళగిరి నిర్మల జూనియర్ కళాశాలలో అవగాహన సమావేశం జరిగింది. జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ 1990 లో ఐక్యరాజ్యసమితి అంగం అయినా యునెస్కో యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్ సైంటిఫిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారతదేశంలో భారత విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అక్షరాస్యత ఉద్యమం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వి.టి.జె.ఎం. & ఐ.వి.టి.ఆర్. డిగ్రీ కళాశాలలో..

స్థానిక వి.టి.జె.ఎం. & ఐ.వి.టి.ఆర్. డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి, ఇంగ్లీష్ లెక్చరర్ యర్రగుంట్ల ప్రేమ్‌రాజ్ ఆధ్వర్యంలో ప్రపంచ అక్షరాస్యతా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ 1967 నుంచి ఈ ప్రపంచం అక్షరాస్యత దినోత్సవం జరుగుతుందని తెలిపారు.ఈ సంవత్సరం థీమ్ "పరస్పర అవగాహన, శాంతి కోసం" అనే థీమ్‌ని 2025 సంవత్సరంకి యునెస్కో ప్రకటించిదని తెలిపారు. అక్షరాస్యత సమాజంలో అసమానతలు, అవాంతరాలు, అడ్డంకులను అధిగమించ డానికి దోహదం చేస్తుందని అన్నారు. వ్యక్తిగత, కుటుంబం, సమాజం, మానవ అభివృద్ధి, దేశం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

వడ్డేశ్వరం జిల్లాపరిషత్ హైస్కూల్‌లో..

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వడ్డేశ్వరం జిల్లా పరిషత్‌హై స్కూల్‌లో సోమవారం అక్షరాస్యత దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయులు కాకుమాను జోజప్ప అధ్యక్షత వహించారు. పాఠశాలలోని పలువురు ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మహానగర్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ముందుగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను వివరించే విధంగా పలు నినాదాలతో గ్రామంలోని ప్రధాన రహదారి వెంట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాకుమాను జోజప్ప మాట్లాడుతూ అక్షరాస్యత సమాజ శ్రేయస్సుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఉపాధ్యాయులు తమ విద్యా బోధనతో పాటు సమాజ అభివఅద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం తనకు తెలుగు బోధించిన సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మీ నరసింహమూర్తిని, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు అన్నపురెడ్డి కోటిరెడ్డి, జోన్ చైర్మన్ గుప్తా, బీసీ లైన్ జహార్, డీసీ నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు ఎం.రమాదేవి, సునీత, రామచంద్రారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు నూతక్కి రవి, ఎం.రవి, తదితరులు పాల్గొన్నారు.



వైద్య సేవలు అందిస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక 29వ వార్డు సుల్తానాబాద్ వడ్డెర కాలనీలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి మొవ్వ ఏసుబాబు, సుల్తానాబాద్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రక్షిత్ శార్దూల్, ఆరోగ్య సిబ్బంది పాల్గొని ఆయా ప్రాంత ప్రజలలో అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వర్షాకాలం, వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు వ్యాధులు బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంహెచ్‌ఓ చెప్పారు. డాక్టర్ రక్షిత్ శార్దూల్ మాట్లాడుతూ ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా చూసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని ఇంటి లోపల, బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు ఎస్.ఉమకాంత్, ఎ.బాలచంద్రమౌళి, సిబ్బంది మల్లేశ్వరరావు, వేణుగోపాల్, శ్రీనివాసరావు, టి.పద్మావతి, డి.విజయ కుమారి, వై.లత, గీతావాణి, వి.తేజస్విని, పి.రాఘవరెడ్డి, సుజాత భాయ్, లీల, పాల్గొన్నారు.

వయోజనులు విద్య నేర్చుకోవాలి

ప్రజాశక్తి - తాడికొండ



మాట్లాడుతున్న ఆంజనేయులు

వయోజనులు విద్య నేర్చుకోవాలని వయో జన విద్య ఉపసంచాలకులు కె.ఆంజనేయులు అన్నారు. సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా తాడికొండ ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఉన్న వెలుగు కార్యాలయంలో అక్షరాస్యత దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం వయోజన విద్య ప్రారంభించమన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 4000 మందికి విద్యను నేర్పించడానికి 400 వాలంటీర్లను ఎన్నుకొని వారికి శిక్షణ ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ2 ప్రభాకర్ దాసరి వెంకటస్వామి, వయోజన విద్య పర్యవేక్షకులు ఆర్.సాంబశివరావు, సీసీలు పాల్గొన్నారు.

సురక్షితమైన తాగునీరు అందించటమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - చేబ్రోలు

పంచాయితీ ద్వారా ఇంటింటికీ సురక్షితమైన తాగునీరు అందించటం ప్రభుత్వ ఉద్దేశమని, పంచాయితీ అందించే మంచి నీరు సురక్షితమైనది అని గ్రామీణ నీటి సరఫరా శాఖ సహాయ ఇంజనీరు పి.శ్రీనివాసరావు అన్నారు. ప్రజలు కాలానుగుణ వ్యాధులు బారిన పడకుండా మరి ముఖ్యంగా తాగునీటి వలన ఇబ్బంది పడకూడదని అన్నారు. ఈ విషయంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు తాగునీటి సరఫరా విషయంలో పూర్తి అప్రమత్తతో ఉండాలన్నారు. ఎక్కడా పైప్ లైన్లు లీకేజీ లేకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు. సోమవారం ఆయన మండల కేంద్రమైన చేబ్రోలు గ్రామ పంచాయతీలోని రాపిడ్ శాండ్ ఫిల్టర్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ (వేగవంతమైన ఇసుక వడపోత నీటి శుద్ధి కర్మాగారం), మంచినీటి చెరువు తనిఖీ నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఇంటింటికి సరఫరా చేస్తున్న మంచి నీటి నాణ్యతను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈసందర్భముగా సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌తో నీటి నాణ్యత పరీక్షలు చేయించారు. అనంతరం ఆనీటిని పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాసరావుతో కలిసి తాగి రుచి చూశారు. గ్రామపంచాయతీ అందించే మంచినీరు తాగేందుకు సురక్షితమైనదని చెప్పారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



రాపిడ్ శాండ్ ఫిల్టర్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ పి.శ్రీనివాసరావు

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - తాడికొండ

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడంలో సఫలీకఅతం అవ్వాలని సిడిపిఓ అనురాధ అన్నారు. సోమవారం నిడుముక్కలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిషన్ శక్తి సంకల్ప కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దురలవాట్లకు బానిసైనేటి యువత తమ భవిష్యతును పాడు చేసుకుంటున్నారని, మానవ అక్రమ రవాణా, బెట్టింగ్ యాప్‌ల వలలో పడుతున్నారని, వీటి పట్ల జాగరుకత కలిగి ఉండాలని ఆమె సూచించారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్టు తమ దృష్టికి వస్తే 1098, 100 నెంబర్లకు కాల్ చేసి చెప్పాలని, పాఠశాల ఉపాధ్యాయులకు, మహిళా పోలీసులకు, ఆశ కార్యకర్తలకు తెలియజేయాలని సూచించారు. బాల లందరూ మంచి పౌష్టికాహారం ఆకుకూరలు ఐరన్ అధికంగా ఉండే ఆహారం పండ్లు తీసుకోవాలని మునగాకు ఆహారంలో భాగం చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో సూపర్వైజర్లు కె.కృష్ణకుమారి, ఎస్.కె.మున్ని, సీతారామమ్మ హెచ్‌ఎం కోటేశ్వరరావు మహిళా పోలీస్ పద్మావతి పాఠశాల ఉపాధ్యాయులు ఆశ వర్కర్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిడిపిఓ అనురాధ

ఏపీఆర్‌డిసి డైరెక్టర్‌గా బత్తుల

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నిడమర్రుకు చెందిన బత్తుల హరిదాసు నియమిస్తూ సోమ వారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. హరిదాసు ను నియమించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.



బత్తుల హరిదాసు

స్పెషల్ పీపీగా వెలినేని రాఘవయ్య

ప్రజాశక్తి - తెనాలి

తెనాలి ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది వేలినేని రాఘవయ్య నియమితులయ్యారు. ఆయన నియామకం పట్ల ఐలూ జిల్లా నాయకులు వై.రమేష్, ఎ.విజయ్, డి.శివకృష్ణ, ఆర్.వెంకటేశ్వర్లు, ఎస్.కె.సలీం హర్షం వ్యక్తం చేశారు. పలువురు న్యాయవాదులు అభినందించారు.



సుగాలి కాలనీలో ఫాగింగ్ చేస్తున్న సిబ్బంది

గ్రామంలో విస్తృతంగా ఫాగింగ్

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక చెన్నకేశవనగర్, సుగాలి కాలనీ యాదవపాలెంలో పంచాయతీ సిబ్బంది సోమవారం ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాణావత్ కుషిభాయ్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు గ్రామంలో దోమలు వృద్ధి చెందాయన్నారు. కార్యదర్శి కె.వివేకానంద మాట్లాడుతూ గ్రామం మొత్తం ఫాగింగ్ చేస్తామని, గ్రామంలోని డ్రెయినేజీలను శుభ్రం చేయిస్తామని తెలిపారు. పంచాయతీ సిబ్బంది మూడు బృందాలుగా ఏర్పడి గ్రామంలో ఫాగింగ్, పారిశుధ్య కార్యక్రామలు నిర్వహిస్తున్నారని తెలిపారు.



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

279వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు రావాల్సి బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 279వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ కార్యదర్శి స్టీవెన్, కార్మికులు కె.ఆదినారాయణ, ఎం.గురవయ్య, ఎన్.సుబ్బారావు ప్రారంభించారు. దీక్షలలో మల్లె శివకుమారి, వై.రమాదేవి, ఈ.శారమ్మ, వి.రిబ్కా, డి.సువర్ణకుమారి కూర్చున్నారు. కార్యక్రమం లోబి అంకయ్య, షేక్ సుభాని, వై.సాంబశివరావు, డి.మాణిక్యారావు, నాగమల్లీశ్వరి, ఈశ్వరరావు, యహోషువా, వై.సుబ్బారావు, దానయ్య తుపాకుల నాగేశ్వరావు, ఈ నరసింహారావు, ఆశీర్వాదం, డి.నాగేశ్వరావు, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.



రాజీవ్ కుమార్‌ను సత్కరిస్తున్న మురళి కాంత్ దాసరి

ముగిసిన నేత్రదాన పక్షోత్సవాలు

ప్రజాశక్తి- తెనాలి

స్థానిక బోస్ రోడ్‌లోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరుగుతున్న జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు సోమవారంతో ముగిశాయి. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళి కాంత్ దాసరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ అగర్వాల్ ఐ బ్యాంక్ జనరల్ మేనేజర్ రాజీవ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరి నేత్రదానం ఇద్దరు జీవితాలలో వెలుగు నింపుతుందని, నేత్రదానంపై ప్రతి ఒక్కరిలో అవగాహన అవసరమన్నారు. మనదేశంలో ఏడాదిలో అందత్వం పొందిన వారికి 13 లక్షల కార్నియాలు అవసరమని, అయితే కేవలం లక్ష కార్నియాలు మాత్రమే సేకరించగలుగుతున్నామని చెప్పారు. దీనిని బట్టి ప్రజల్లో అవగాహన అవసరమన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ నికేతన్ తరఫున ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో ధన్వంతరి ఐ బ్యాంకు డాక్టర్ పి.భాస్కరరావు, జన విజ్ఞాన వేదిక కార్యదర్శి కె.పుల్లారావు, అగర్వాల్ ఐ బ్యాంక్ మేనేజర్ ఆర్ పవన్ కుమార్, కంటి చూపు కోల్పోయి అగర్వాల్ ఐ బ్యాంక్ సేవల ద్వారా చూపు పొందిన ఎం.శ్రీనివాస్ సభలో ప్రసంగించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



ఐలమ్మ వర్ధంతి సభలో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లభాపురం వెంకటేశ్వరరావు

వీరనారి ఐలమ్మ ఆశయాలను సాధిద్దాం

ఎపి రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వీర తెలంగాణ సాయుధ పోరాట వీరనారి అమరజీవి చిట్యాల ఐలమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లభాపురం వెంకటేశ్వరరావు అన్నారు. ఈ మేరకు సోమవారం ఎంటిఎంసి పరిధిలోని ఇప్పటం గ్రామంలో వీర నారి చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ నిర్వహించిన పోరాటం ఫలితంగానే పేదలకు 10 లక్షల ఎకరాల భూపంపిణి జరిగిందన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, బానిసత్వ వెట్టి చాకిరికి పీడిత ప్రజలు పడుతున్న ఇబ్బందులకు వ్యతిరేకంగా ఐలమ్మ నిర్వహించిన పోరాటం ప్రతి ఒక్కరికి స్పూర్తిదాయకమన్నారు. రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుబ్బారావు మాట్లాడుతూ ఐలమ్మ పోరాట స్పూర్తి, విద్యుత్ పోరాట అమరవీరుడు సత్తెనపల్లి రామకృష్ణ ప్రాణ త్యాగనిరతి నేటి రజక సోదరులకు ఆదర్శప్రాయమన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వర్ధంతి సభల ద్వారా సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఇప్పటం గ్రామంలో వీరనారి చిట్యాల ఐలమ్మ, అమర జీవి సత్తెనపల్లి రామకృష్ణ వర్ధంతి సభలను ప్రతి ఏడాది నిర్వహించటం రజక వృత్తిదారులను సంఘటిత పరుస్తూ, పోరాట స్పూర్తితో ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ అపార్ట్మెంట్ కం వాచ్మెన్ వృత్తిదారుల సంఘం అధ్యక్షులు పాగోలు శ్రీనివాసరావు, ఇప్పటం గ్రామ రజక వృత్తిదారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు మంచికలపూడి వెంకటేశ్వరరావు, పెన్నేపల్లి లక్ష్మీనారాయణ, పిన్నేపల్లి నాగేశ్వరరావు, గోపి, కోటేశ్వరరావు, శివ నాగేశ్వరరావు, పిన్నేపల్లి పద్మ , తదితరులు పాల్గొన్నారు.

హోల్‌సేల్ మార్కెట్‌పై అసత్య ప్రచారం తగదు

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న కమిషనర్

హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ కోసం దరఖాస్తు చేయకుండానే అనుమతులు ఇవ్వలేదని అసత్య ప్రచారం చేయటం సరికాదని, దరఖాస్తు చేసుకుంటే వేగవంతంగా అనుమతులు ఇవ్వటానికి చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనవాసులు అన్నారు. సోమవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొల్లిశారదా కూరగాయల మార్కెట్‌ల్లో 81 షాపులకు 25 ఏళ్ల కాలపరిమితి ముగియటంతో వేలం నిర్వహించా మన్నారు. నిబంధనల ప్రకారం రూల్ ఆఫ్ రిజర్వేషన్ కూడా పాటిస్తూ, పారదర్శంగా వేలం నిర్వహించామన్నారు. గతంలో షాప్‌కు రూ.81 లక్షల ఆదాయం వచ్చేదని, ఇప్పుడు రూ.6 కోట్లు ఆదాయం వస్తుందని, వాటిని అభివృద్ధి పనులకు కేటాయిస్తామన్నారు. అప్పటికే షాపులు నిర్వహిస్తున్న వారిని ఖాళీ చేయాలని కోరగా వారు గడువు అడిగారని, గడువు ముగిసినా ఖాళీ చేయకుండా కోర్టుకు వెళ్లారని, హైకోర్టు కమిషనర్‌తో చర్చించుకోవాలని, కమిషనర్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కేసును కొట్టివేసిందన్నారు. అయితే కొందరి ప్రోద్భలంతో ఇప్పటి వరకూ వ్యాపారులు చేసిన వారు అనధికారికంగా జాతీయ రహదారిలోని అన్నపూర్ణ కాంప్లెక్స్‌లో సర్వీసు రోడ్డుని బ్లాక్ చేస్తూ హోల్‌సేల్ వ్యాపారం ప్రారంభించారని, సదరు కాంప్లెక్స్‌కు ట్యాక్స్ చెల్లించలేదని, ఆక్యుపేషన్ సర్టిఫికెట్ కూడా తీసుకోలేదన్నారు. అనధికార మార్కెట్ నిర్వహించొద్దని పలుమార్లు చెప్పినా కొనసాగిస్తున్నారన్నారు. అంతే కాకుండా జిఎంసి అనుమతులు ఇవ్వలేదని అసత్య ప్రచారం చేస్తున్నారని, అటువంటి ప్రచారం మానుకొని అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.

భారీ యంత్రాలతో అధికారుల గృహ నిర్మాణ పనులు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో బహుళ అంతస్తుల భవన నిర్మాణాలలో భారీ యంత్రాలను వినియోగిస్తున్నారు. నేలపాడులో 14 టవర్లలో గెజిటెడ్ అధికారుల టైప్ 1 లో 384, టైప్ - 2లో 336, గ్రూప్ - డి అధికారుల కోసం 720 ఇళ్లను నిర్మిస్తున్నారు. ఎస్ ప్లస్12 అంతస్తుల లో నిర్మాణం జరుగుతోంది. నిర్మాణంలో భారీ క్రేన్ లను వినియోగించి నిర్మాణ సామాగ్రిని కింది అంతస్తు నుంచి పై అంతస్తుకు చేర్చుతున్నారు. వినియోగించనున్నాయి. ఇందుకోసం నిర్మాణ రంగం, యంత్రాల వినియోగంలో అనుభవం ఉన్న కార్మికులను ఎన్నుకొని పనులను కొనసాగిస్తున్నారు. రాయపూడి వద్ద నిర్మిస్తున్న ఎపి నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఎన్ఆర్‌టి ఎస్), రాష్ట్ర సచివాలయం, విభాగాధిపతుల (హెచ్ఓడి) కోసం ఐదు టవర్ల నిర్మాణంలోనూ భారీ యంత్రాలను వినియోగించాల్చిన అవసరం ఉందని అధికారులు అంటున్నారు. ఎన్ఆర్‌టిఎస్ ఐకానిక్ భవనాలను 36 అంతస్తులతో, సచివాలయం,హెచ్ఓడి లకు కొన్ని 47 బహుళ అంతస్తుల భవనాలు, మరికొన్ని 39 అంతస్తులలో నిర్మించనున్నట్లు ప్రభుత్వం తెలిపిన నేపథ్యంలో నిర్మాణ సంస్థలు భారీ యంత్రాలను వినియోగించనున్నాయి. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో 13 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని అధికారులు తెలిపారు.



నిర్మాణంలో వినియోగిస్తున్న భారీ యంత్రాలు

అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని నిర్ణీత గడువుగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కలెక్టర్ నాగలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మికుమారి, ఎస్.సి.కార్పొరేషన్ ఇ.డి. శ్రీనివాస్, డిఆర్ఓ ఖాజావలి, ఆర్.డి.ఓ. శ్రీనివాసరావు ప్రజల నుండి 276 పిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ జ్యోతిబాసు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మీ

సమస్యల పరిష్కారానికి బేతపూడి, గుండాలపాడు ప్రజలు వినతి..

ఫిరంగిపురం మండలం, బేతపూడి, గుండాలపాడు అగ్రహారం గ్రామాల మాల దాసుల సమస్యల పరిష్కారానికి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. ఇళ్ల పట్టాలి ఇప్పించాలని, స్మశాన స్థలాలు కేటాయించాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, రెండు కాలనీల మధ్య నిరూపయోగంగా ఉన్న చెరువును పూడ్చి వేసి హైస్కూలు, కళాశాల, పశు వైద్యశాల, ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరారు. గుండాలపాడు, బేతపూడి గ్రామాల్లోని కాలనీల్లో 250 కుటుంబాలు నివాసం ఉంటు న్నాయని, స్మశాన స్థలం కోసం అనేక సార్లు అర్జీలు పెట్టుకున్నా ఎవరూ స్పందించలే దన్నారు. అలాగే తాగునీరు లేదని, నిరుపేద లకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదన్నారు. గుండాల పాడు అగ్రహారం ప్రజలు సుమారు 35 ఏళ్లక్రితం ప్రభుత్వం కట్టించిన ఇళ్లకు సకాలంలో పనులు చెల్లిస్తున్నారని, కానీ ఇంత వరకూ పట్టాలు మంజూరు చేయకపోవటం వల్ల ప్రభుత్వ గృహ పథకాలు, ఇళ్ల మరమ్మ తులకు సహాయం, గృహ రుణాలు వంటి లబ్ది దక్కట్లేదన్నారు. బేతపూడి మాలదాసు కాలనీలో ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన ఇళ్లకు సంబంధించిన ఒరిజినల్ పట్టాలు హౌసింగ్ బోర్డులో ఉన్నాయని, పలుమార్లు ఎంఆర్ఓకు అర్జీలు పెట్టుకున్నా తిరిగి ఇవ్వట్లేదన్నారు. రెండు గ్రామాల ప్రజలకు స్మశాన స్థలాలు లేక బేతపూడి నుండి కండ్రిక వెళ్లే రోడ్డు పక్కన లంకలో పూడ్చి పెట్టిన గుంతలో మరొక వ్యక్తిని పూడ్చి పెట్టాల్సి వస్తుందన్నారు. తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. బావులలోని మురికి నీరు వాడటం వల్ల చిన్న పిల్లలు రోగాల బారిన పడుతున్నారని, చర్మ వ్యాధులు అంటు రోగాలు ప్రభలుతున్నాయని ముఖ్యంగా వృద్ధులు మహిళలు ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, గుండాలపాడు వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కోటేశ్వరమ్మ, దారా సుబ్బారావు, బేతపూడి వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డి.మల్లేశ్వరరావు, చెవుల నాగరాజు, గ్రామస్తులు ఉన్నారు.



కలెక్టరేట్ వద్ద ఆందోళన తెలుపుతున్న గ్రామస్తులు, వ్యకాస, సిఐటియు నాయకులు

ఆటోడ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలి

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించిన నేపథ్యంలో ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ కోరారు. ఉన్నత చదువులు చదివి, ఉపాధి లేక రుణాలు తీసుకొని ఆటోలు కొనుగోలు చేసిన జీవిస్తున్నా రన్నారు. ఇప్పటికే పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగి ఇబ్బంది పడుతున్నారని, 2019లో రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జిఒ 21 వల్ల అన్ని రకాల ఫీజులు, పెనాల్టీలు పెరిగా యన్నారు. ఇప్పుడు ఉచిత బస్ పథకం నేపథ్యంలో ఉపాధి మరింత తగ్గిందన్నారు. కావున ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకునే చర్యలు చేపట్టాలన్నారు. వాహన మిత్ర పథకం ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఒక్కరికీ రూ.30వేలు ఇవ్వాలని, పెట్రోల్ డీజిల్ గ్యాస్‌పై విధించిన వ్యాట్, అన్ని రకాల పన్నులు తగ్గించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో గుంటూరు జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు షేక్.మస్తాన్‌వలి, కొండలు యాకోబు, యు.దుర్గారావు, కె.గోపి, యు.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనం బకాయిలు చెల్లించాలి

రాష్ట్రంలో ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనాలు బకాయిలు చెల్లించాలని కోరుతూ వైసిపి నాయకులు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. గుంటూరు తూర్పు వైసిపి ఇన్‌చార్జి నూరి ఫాతిమా మాట్లాడుతూ అనేక నెలలుగా ఇమామ్‌లు, మౌజన్‌ల గౌరవ వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఇమామ్‌లకు నెలకు రూ.10వేలు, మౌజన్‌లకు రూ.5వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చిందని, కానీ 2025 జనవరి నుండి చెల్లించలేదన్నారు. అంతే కాకుండా ఎన్నికల కాలమైన 2024 ఏప్రిల్, మే, జూన్ నెలల బకా యిలు కూడా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మొత్తంగా 11 నెలలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. తక్షణమే బకాయిలు చెల్లించాలని కోరారు.

బిఆర్ స్టేడియంను ఆధునీకరించాలి ..

బిఆర్ స్టేడియంకు మరమ్మతులు చేసి, ఆధునీకరించి క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని ప్లేయర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కుమ్మర క్రాంతికుమార్ కోరారు. ఈమేరకు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. అన్ని క్రీడలకూ అనువుగా ఉండి, ఎంతో మందికి వారి ఆశయ సాధనకు ప్రాణం పోసిన బి.ఆర్ స్టేడియం నేడు కొన్ని సంవత్సరాలుగా నిర్వీర్యంగా ఉందన్నారు. కావున స్టేడియంను ఆధునీకరించాలని, ప్రతి క్రీడకూ కోచ్‌లను ఏర్పాటు చేయాలని కోరారు.

రైల్వే స్టేషన్ నుండి విద్యార్థుల రాకపోకలకు అనుమతివ్వాలి : ఎస్ఎఫ్ఐ

శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగు తున్నందున ఏసీకాలేజీ, హిందూ, ఉమెన్స్ కాలేజి విద్యార్థులకు రైల్వే స్టేషన్‌లో నుండి రాకపోకలు సాగించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమీర్ మాట్లాడుతూ బ్రాడీపేట, అరండల్‌పేట వైపు ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళ్లలో ఉంటూ, ఏసీ, ఉమెన్స్, హిందూ కాలేజిల్లో వందల మంది పేద విద్యార్థులను విద్యను అభ్యశిస్తున్నారని, బ్రిడ్జి నిర్మాణం వల్ల వారి రాకపోకలు ఇబ్బందిగా మారిందన్నారు. అందరూ పేద విద్యార్థులని, ఆటో ఛార్జీలు పెట్టుకొని చుట్టూ తిరిగి రావటం కష్టంగా ఉందన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, రైల్వే స్టేషన్‌లో నుండి రాకపో కలు సాగించేందుకు అవకాశం కల్పిస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.పవన్ కుమార్, నగర కార్యదర్శి యశ్వంత్, కమిటీ సభ్యులు భగత్‌సింగ్ తదితర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

